విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 24 జూన్ 2025 8 పేజీలు

71 మంది సభ్యులతో

సీపీఐ జిల్లా నూతన సమితి ఏకగ్రీవం

- ముగిసిన సీపీఐ జిల్లా మహాసభలు
- పలు తీర్మానాలు ఏకగ్రీవం

సీపీఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి, సహాయ కార్యదర్శులుగా ఎం.ఎల్.నారాయణ, ఆర్.వెంకట్రావు

జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన ఎంఎల్ నారాయణ

సహాయ కార్యదర్శిగా ఎన్నికైన ఆర్.వెంకట్రావు

విశాలాంధ్ర -దర్శి : సీపీఐ ప్రకాశం జిల్లా సమితి కార్యదర్శిగా ఎంఎల్ నారాయణ, సహాయ కార్యదర్శిగా ఆర్.వెంకట్రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పేర్కొన్నారు. దర్శిలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ గత మూడు రోజులుగా దర్శి పట్టణంలో నిర్వహిస్తున్న సీపీఐ జిల్లా మహాసభలు ఘనంగా ముగిసాయన్నారు. జిల్లా మహాసభలకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య హాజరైనట్టు వివరించారు. ఈ సందర్భంగా 71 మంది సభ్యులతో నూతన సీపీఐ జిల్లా సమితి మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

నూతన కార్యదర్శిగా ఎంఎల్ నారాయణ, సహాయ కార్యదర్శిగా ఆర్.వెంకట్రావు

71 మంది సభ్యులతో ఏర్పడిన సీపీఐ ప్రకాశం జిల్లా సమితి నూతన కార్యదర్శిగా ఎంఎల్ నారాయణ తిరిగి ఎన్నికైనట్లు వివరించారు. జిల్లా సహాయ కార్యదర్శిగా ఆర్.వెంకట్రావుతో పాటుగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా కే వీరారెడ్డి, ఎస్‌డి యాసిన్, కేవీ కృష్ణ గౌడ్, ఎం.విజయ, వై రవీంద్రబాబు, ఎం.రమేష్, ఎస్‌డి.మౌలాలి, ఆర్.రామకృష్ణ, పి.ప్రభాకర్, ఎన్.మురళి, కే.వెంకటేశ్వర్లు, డి.శ్రీనివాస్, ఎస్కే ఖాసీం, శ్రీరామ్ శ్రీనివాస్, ఆర్.లక్ష్మి, బి.రామయ్య, ఎస్.రావమ్మలతో పాటుగా ఆహ్వానితులుగా అందే నాసరయ్య, వి.హనుమారెడ్డి, కె.వి రమణ, ఆర్ కరుణానిధి మొత్తం 71 మందితో నూతన సమితి ఏర్పడినట్లు వివరించారు.

పలు తీర్మానాలు ఏకగ్రీవం

సీపీఐ జిల్లా మహాసభ

మిగతా 2 లో ...

చదువుతో పేదరికం దూరం

మంత్రి నారా లోకేష్

విశాలాంధ్ర - ఇంకొల్లు : చదువుతోని పేదరికం దూరం అవుతుందని రాష్ట్ర ఐటీ,మానవ వనరుల,విద్య శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. స్థానిక గంగారం రోడ్డులో నిర్మించిన డాక్టర్ డివిఆర్ సైనిక్ స్కూల్‌ను మంత్రి లోకేష్ సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పేదరికం నుంచి బయటికి రావాలి అంటే అది ఒక చదువు వల్లే సాధ్యమన్నారు. తాత ఆలోచన, తండ్రి అనుభవంతో మనవడు హితేష్ ఈ స్కూల్ ప్రారంభానికి పూనుకున్నారన్నారు. సరిహద్దుల్లో సైనికులు అహర్నిశలు ప్రహర కాస్తున్నారన్నారు. ఇవాళ భారతదేశమే కాకుండా ప్రపంచం మొత్తం ఆంధ్ర వైపు చూసే విధంగా పరిపాలన ఉందన్నారు. రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరి మాట్లాడుతూ 35 సంవత్సరాల సంకల్పం మొదలైందన్నారు. విద్యార్థులు శారీరక దృఢత్వంతో పాటు

మిగతా 2 లో ...

శ్రీనివాసరెడ్డికి స్వాగతం పలికిన ఏపీయూడబ్ల్యూజే 4 లో..

28న ఛలో తెనాలి

కరపత్రాలు విడుదల చేసిన దళిత నాయుకులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఈ నెల 28వ తేదీన తెనాలిలో దళిత యువకులపై పోలీస్ దాష్టికానికి నిరసనగా జరుగు ఛలో తెనాలి కార్యక్రమం కరపత్రాలను దళిత నాయుకులు విడుదల చేసారు. ఒంగోలు సీపీఐ కార్యాలయంలో సోమవారం దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరవాది సుబ్బారావు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ధార అంజయ్య, న్యాయవాది రాఘవలు, మాల సంఘాల జేఏసి చైర్మన్ కొప్పోలు ఏడుకొండలు తదితరులు కరపత్రాలను విడుదల చేశారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ 2022వ సంవత్సరంలో అప్పటి వైసిపికి చెందిన హోంమంత్రి తానేటి వనిత మున్సిపాల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు మహిళా కమీషన్ చైర్ పర్సన్ వాసి రెడ్డి పద్మ తదితరులు పై ఒంగోలులో అప్పటి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ మహిళా నాయుకురాళ్లు దాడి చేస్తే సాధారణ ఎస్సీ ఎస్టీ కేసు పెట్టేరేగాని హత్య యత్నం

మిగతా 2 లో ...

పూల సుబ్బయ్య ఆశయాల కోసం పనిచేయాలి 4 లో..

హామీలు అమలు ఎప్పుడు చంద్రబాబు!

- యువత పోరులో కదం తొక్కిన యువత
- ప్రధాన రహదారిలో భారీ ర్యాలీ
- యువజన విభాగం ఆధ్వర్యంలో డీఆర్వోకు వినతి

విశాలాంధ్ర - బాపట్ల : సీఎం పీఠం ఎక్కి ఏడాది గడిచింది... రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలు చేస్తావ్ చంద్రబాబు అంటూ యువత పెద్ద ఎత్తున నినదించారు. బాపట్ల రథంబజార్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీతో ప్లాకార్డులు ప్రదర్శిస్తూ నినదించారు. ఈ సందర్భంగా వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరుగ చందన్‌నాగ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు యువతకు ఇచ్చిన హామీల్లో ఒక్క హామీ కూడా పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ఏడాదిగా ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేని ప్రభుత్వం డీఎస్సీ పేరుతో కాలయాపన చేస్తోందన్నారు. లక్షాధిమంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే ఉన్న ఉద్యోగాలను పీకేసేందుకు కూటమి సర్కారు చూస్తోందన్నారు.నిరుద్యోగ భృతి నెలకు రూ.3వేలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఒక రూపాయి కూడా నిరుద్యోగులకు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఎవరైన ప్రశ్నిస్తే వారిపై కేసులు మోపి జైళ్ళకు పంపుతున్నారని దుయ్యబట్టారు.ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టి కాలయాపన చేస్తున్న చంద్రబాబుకు ప్రజలు తప్పక గుణపాఠం ఇస్తారన్నారు. వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున మాట్లాడుతూ ప్రతిక్షాల గొంతునొక్కే ప్రయత్నాలు కూటమి ప్రభుత్వం మానుకోవాలని పేర్కొన్నారు. నేడు యువత ఉద్యోగాలులేక అల్లాడుతుంటే ఇచ్చిన వాగ్దానాలను పెడచెవిన పెట్టి ప్రభుత్వం కాలక్షేపం చేస్తుందన్నారు. యువతను ఒక పక్కన మోసం చేసిన చంద్రబాబునాయుడు రైతులకు కూడా గిట్టుబాటు ధర కల్పించకుండా ఘోరంగా మోసం చేశాడని దుయ్యబట్టారు. మామీద ఎన్ని కేసులు పెడతారో పెట్టుకోండంటూ మేరుగ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాపట్ల పార్టీ సమన్వయకర్త కోన రఘుపతి మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోపై ప్రతిపక్షంగా మేము నిలదీస్తామని పేర్కొన్నారు. ఎన్నికల ముందుకు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీల్లో ఒక్కటి కూడా

మిగతా 2 లో ...

విశ్వకర్మ యువ యాత్రకు నొసం నాగేంద్ర చారి సంఘీభావం

విశాలాంధ్ర-పామూరు : తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ టాంక్ బండ్‌లో ఉన్న శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి విగ్రహం వద్ద నుండి ప్రారంభమైన విశ్వకర్మ యువ యాత్ర శ్రీ శైలం చేరుకున్నది. ఈ యాత్రలో ఉన్న తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కొలే జగన్నాథంను సోమవారం ప్రకాశం జిల్లా విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శి నొసం నాగేంద్ర చారి మర్యాదపూర్వకంగా కలిసి వారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ చీలిక చర్ల ప్రకాష్, సానల శ్రీ శైలం, శానంపూడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పేదరికం దూరం

(మొదటిపేజీ తరువాయి)

సంపూర్ణమైన మానసిక వికాసానికి సైనిక్ స్కూలు దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, మాజీ ఎమ్మెల్యే చెంచ గరటయ్య, కలెక్టర్ జె.వెంకట మురళి, ఎస్పీ సైనిక్ స్కూల్ కరెస్పాండెంట్ దగ్గుబాటి హితేష్ చెంచురాం, డైరెక్టర్ గోరంట్ల సుబ్బారావు ప్రిన్సిపల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

28న ఛలో తెనాలి

(మొదటిపేజీ తరువాయి)

కేసు పెట్టలేదన్నారు. కానీ తెనాలిలో చిరంజీవి అనే కానిస్టేబుల్ పోలీస్ మామూళ్ళ కోసం దళిత యువకులని వేధించి బెదిరించిన ఘటన లో చంపుతాం అని ఫిర్యాదు రాయించి తెనాలి పోలీస్ అధికారులు హత్య యత్నం బియన్ యస్ సెక్షన్ నమోదు చేసి జైలుకు పంపించారన్నారు. యర్రగొండపాలెనికి చెందిన మాదిగ మహిళ ఏసుమ్మ రేపల్లె రైల్వే స్టేషన్ లో 2022 వ సంవత్సరం ఏప్రిల్ 30వ తేదీన గ్యాంగ్ రేప్‌కు గురైతే చికిత్స కోరకు ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌లో చేర్పగా మే 2వ తేదీన ఒంగోలు రిమ్స్‌కు పరామర్శగా వచ్చిన దళిత మంత్రుల బృందాన్ని అప్పటి ఎస్పీ, డిఎస్పీల సమక్షంలోనే తెలుగుదేశం మహిళామనులు దాడి చేసిన ఘటనను విధి నిర్వాహణకు ఆటంకం కలిగించిన కేసు సాధారణ ఎస్సీ ఎస్టీ కేసు క్రైమ్ నెంబర్ లి140/22లిగా ఒంగోలు వన్ టౌన్ లో నమోదు చేశారేగాని అప్పటి తెలుగుదేశం పార్టీ ముద్దాయిలను ఎవరిని నడి రోడ్ పై కాదు కదా కనీసం పోలీస్ స్టేషన్‌లో కూడా హింసించకుండా చట్ట ప్రకారం కోర్ట్ కు పెట్టారన్నారు. దళిత హోమ్ మంత్రి వనిత ,విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తదితరులు పై దాడి చేసిన ఘటనలో ఒంగోలు పోలీస్ లు చట్ట ప్రకారం వ్యవహరించారన్నారు. తెనాలి పోలీస్ అధికారుల్లగా నిందితులను పోలీస్ లాటీలతో కొట్టలేదన్నారు. అలాగే ఒంగోలు లో 2023 వ సంవత్సరం లో మోట నవీన్ రాజా అనే ఇద్దరు ఎస్టీ ఎరుకుల యువకులపై 2023 వ సంవత్సరం జూన్ నెల 19 వ తేదీన రామాంజనేయులు అను అగ్ర కులానికి చెందిన రౌడీ బ్యాచ్ దాడి చేసి నోట్లో మూత్రం పోసిన ఘటన వీడియో వైరల్ కావడం తో విధుల్లో నిర్లక్ష్యం వహించారాని అప్పటి తాలూకా సిఐ దళితుడైన రాంబాబు మరియు ఎస్ఐ శ్రీనివాస్‌రావును వైసిపి ప్రభుత్వం సస్పెండ్ చేసిందన్నారు. కానీ తెనాలి దళిత యువకుల పై పోలీస్ అమానుష దాడి ఘటనలో కనీసం బదిలీ చెయ్యలేదన్నారు. పైగా ప్రస్తుత హోమ్ మంత్రి అనిత పోలీస్ కొడితే తప్పేంటి అని తెనాలి పోలీస్ చట్ట విరుద్ధ బహిరంగా వీడియో చర్యకు వంత పాడటం కూటమి ప్రభుత్వ కుటిల నీతికి నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎస్సీ కమీషన్ చైర్మన్‌గా నియమితులు ఐనా మాజీ మంత్రి జవహర్ ఇంతవరకు తెనాలి దళిత మానవక్కుల ఉల్లాంగనపై స్పందించ లేదన్నారు. కావున తెనాలి దళిత యువకులపై పోలీస్ దాష్టికానికి నిరసనగా తెనాలి టూ టౌన్ సిఐ రాములు నాయక్, త్రి టౌన్ సిఐ రమేష్ బాబులను ఎస్సీ ఎస్టీ కేసు ప్రకారం అరెస్ట్ చెయ్యాలని రాజ్యాంగ నిపుణురాలు హోమ్ మంత్రి అనిత దళిత జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని సీనియర్ దళిత నాయకులు కరవది సుబ్బారావు నీలం నాగేంద్ర రావు, రఘరామ్ దార అంజయ్య లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రావు భారత్ పార్టీ అధ్యక్షులు రామలింగం, పాటిపండ్ల సిద్దయ్య, వై.శివారెడ్డి, మిడసల మల్లికార్జున రావు, పిల్లి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు ఎప్పుడు చంద్రబాబు!

(మొదటిపేజీ తరువాయి)

అమలు చేయలేదన్నారు. 50సంవత్సరాలకే బీసీలకు పెన్షన్ ఇస్తామని చెప్పిన చంద్రబాబునాయుడు ఉన్న పెన్షన్లు తొలగించేందుకు కంకణం కట్టుకున్నారన్నారు. స్థానిక నాయకులు సముద్రాన్ని సైతం కబ్జా చేస్తుంటే అధికారులు మౌనంగా ఉండిపోతున్నారని పేర్కొన్నారు. రేపల్లె సమన్వయకర్త ఈవూరి గణేశ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజురీయింబర్స్మెంట్ ఇవ్వకపోవటంతో విద్యార్థులకు కళాశాలల యాజమాన్యం హాలుటిక్కెట్లు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలలను సైతం పట్టించుకోకపోవటంతో అవి శిథిలావస్థకు కళాశాలలను సైతం పట్టించుకోకపోవటంతో అవి శిథిలావస్థకు చేరుకుంటున్నాయన్నారు. ఎంతో మందికి వైద్య పరంగా అవకాశాలను కల్పించే మెడికల్ కళాశాలలను పట్టించుకోకపోవటం చూస్తుంటే పేదోడికి వైద్యం అక్కరలేద న్నట్లు ఉందన్నారు. ప్రభుత్వ వైఫలాలను ఎండగట్టాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వేమూరు సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టే కోడిపందేలు, పేకాట స్థావరాలకు అనుమతులు ఉంటాయి గానీ, శాంతియుతంగా యువత, నిరుద్యోగులు తమ సమస్యలు చెప్పుకునేందుకు అనుమతులు ఇవ్వకపోవటం బాధకరమన్నారు. పోలీసులు తమ తీరును మార్చుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలపై గ్రామస్థాయి నుంచి నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ప్రభుత్వ వైఖరీ సరిగాలేదన్నారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను యువత చూస్తూ ఊరుకోదని దుయ్యబట్టారు. నిరుద్యోగులు ఉపాధి కోసం ఒక పక్కన ప్రశ్నిస్తేంటే వారిపై అక్రమ కేసులు బనాయించటం సరికాదన్నారు. తల్లికి వందనం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం అర్హులైన వారికి పంగనామాలు పెట్టే పనిలో ఉందన్నారు. యువత ఉద్యమాలు చేసేందుకు సిద్ధంగా ఉందని తెలుసుకుని వాటిని అణిచివేసేందుకు చర్యలు తీసుకుంటుందని దుయ్యబట్టారు. యువత సమస్యలను పరిష్కారించాలని నాయకులు జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్‌కు వినతి పత్రం ఇచ్చారు. వినతి పత్ర ఇచ్చేందుకు కూడా అనుమతి ఇవ్వకపోవటంతో ఎట్టకేలకు పదిమంది నాయకులులోనికి వెళ్ళి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు కాగిత సుధీర్బాబు,కోకి రాఘవరెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ నక్కా వీరారెడ్డి, సెక్రటరీదొంతిబోయిన జయభారత్రెడ్డి, చేజర్ల నారాయణరెడ్డి, జిల్లా అధికారప్రతినిధి వీరేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాదరెడ్డి, శంకర్రెడ్డి, దొంతిబోయిన జయభరతరెడ్డి,షేక్.సయ్యద్ పీర్, శాయిల మురళి, చల్లా రామయ్య, నియోజకవర్గ అధ్యక్షులు దొంతిబోయిన ఏడుకొండలరెడ్డి, మధు, మండల, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఉరబిండి గోపీనాథ్, రవితేజ, చిక్కాల సాగర్, షేక్. మౌలాలి, గోపి, నాయకులు వడ్డీముక్కల డేవిడ్, మహ్మదహుస్సేన్,జోగి రాజా, నర్రావుల వెంకట్రావు,మోర్ల సముద్రాలగౌడ్. గంగిశెట్టి రత్తయ్య, ఎంపిపి చిన్నపోతుల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా నూతన సమితి ఏకగ్రీవం

(మొదటిపేజీ తరువాయి)

సందర్భంగా నాయకులు ప్రవేశపెట్టిన పలు తీర్మానాలను మహాసభలో ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. కామ్రేడ్ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు రూ.4వేల కోట్లు నిధులు కేటాయించి సత్వరం పూర్తి చేయాలని, నికరజలాలు కేటాయించి నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, కేటాయించిన స్థలాలలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, వెనుకబడిన ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. పదివేల కోట్లు కేటాయించి జిల్లా అభివృద్ధికి ఖర్చు చేయాలని, తద్వారా జిల్లాలో నిరుద్యోగ సమస్యకి కొంతైనా పరిష్కారం లభిస్తుందని, దొనకొండ పారిశ్రామిక కార్యదర్శి అవసరమైన నిధులు కేటాయించి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేసి తద్వారా పరిశ్రమల స్థాపనకు తగు విధమైన చర్యలు చేపట్టాలని, కనిగిరి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన జాతీయ పెట్టుబడులు మరియు ఉత్పత్తుల జోన్ లో పరిశ్రమలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేస్తానని చెప్పిన కంపెనీ పనులు వెంటనే ప్రారంభించాలని, నాగార్జునసాగర్ కుడి కాలువ రెండో దశ పేరుతో కుల్చేడు వద్ద ఆగిపోయిన కాలువ నెల్లూరు జిల్లా చివరి వరకు పొడిగించి ప్రకాశం, నెల్లూరు జిల్లాలోని వెనుకబడిన ప్రాంత ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించి ఆదుకోవాలని, నిత్యం కరువు కాటకాలకు గురయ్య ప్రకాశం జిల్లాను కేంద్ర ప్రభుత్వం కరువు జిల్లాల జాబితాలో చేసినప్పటికీ ఇంకా నిధులు కేటాయించడం లేదని, వెంటనే వెనుకబడిన జిల్లాలకు ఇవ్వవలసిన నిధులు విడుదల చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలో ఉన్న పర్మినెంట్,కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఉద్యోగ, కార్మికుల వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఈఎస్ఐ ఆధ్వర్యంలో అన్ని వసతులతో కూడిన హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, తీర్పు ప్రాంతంలోని బకింగ్ హామ్ కాలువను అభివృద్ధి పరచాలని, జల రవాణాను ప్రోత్సహించాలని, కొత్తపట్నంలో ఎగుమతులు దిగుమతులు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, పూర్తిస్థాయిలో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచాలని, బంజర భూములు, పోరంబోకు భూములు, అటవీ బంజర భూములను భూమిలేని నిరుపేదలకు 2.5 ఎకరాల చొప్పున పంపిణీ చేయాలని, రైతులకు సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఏడు లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, పంట రుణాలను రైతులకు కౌలు రైతులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా మంజూరు చేయాలని, ఎన్ ఆర్ ఈ జి ఎస్ స్కీంకు కేంద్ర ప్రభుత్వం నిధులు పెంచాలని, రోజువారీ వేతనం రూ. 700 రూపాయలుగా, పని దినాలు 200కు పెంచాలని, పనిముట్లను ప్రభుత్వ ఇవ్వాలని, బకాయిలను వెంటనే చెల్లించాలని, వెనుకబడిన ప్రాంతాలైన మార్కాపురం, ఎర్రగొండపాలెం, దర్శి, గిద్దలూరు, కనిగిరి ప్రాంతాలను కలిపి మార్కాపురం జిల్లా గా వెంటనే ప్రకటించాలని, జిల్లాలో రెండు లక్షల ఎకరాలలో సాగు అవుతున్న జామాయిల్, సుబాబుల్ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని. ఈ పంట ఆధారంగా జిల్లాలో కాయితపు పరిశ్రమను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని, జిల్లాలో ప్రసిద్దిగాంచిన ఒంగోలు డైరీ ని కంపెనీ చట్టం నుండి తొలగించి సహకార చట్టంలోకి మార్చాలని, ఒంగోలు పాల కేంద్రాన్ని, పాలపొడి ఫ్యాక్టరీ కి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి పున ప్రారంభించి జిల్లాలోని రైతాంగాన్ని ఆదుకోవాలని, జిల్లాలోని పేదలకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇంచు స్థలం కేటాయించి ఇల్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు నిధులు ఇవ్వాలని, టిట్కో ఇళ్లకు వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, మహిళలకు రాత్రిపూట పని చేసే నూతన విధానాన్ని రద్దు చేయాలని, జిల్లాలోని ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి అవసరమైన నిధులు కేటాయించి, సొంత భవనాలు నిర్మించి, పూర్తి కాలపు విసిని నియమించి, నూతన విద్యా సంవత్సరంలో అన్ని డిపార్ట్మెంట్లో తరగతులను పూర్తిస్థాయిలో ప్రారంభించాలని, గత ప్రభుత్వ మార్కాపురంలో ప్రారంభించిన మెడికల్ కాలేజీని కోటమీ ప్రభుత్వం పి ఫోర్ పద్ధతిలో ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తుంది, పి ఫోర్ పద్ధతిలో కాకుండా పూర్తి ప్రభుత్వ కళాశాలగా ప్రభుత్వమే నిర్మించి విద్యా సంవత్సరంలోనే కళాశాల ప్రారంభించాలని, కళ లకు, కళాకారులకు ప్రసిద్ధిగాంచిన ప్రకాశం జిల్లా కేంద్రంలో ఆడిటోరియం నిర్మించాలని, వర్జీనియ పొగాకును కేంద్ర ప్రభుత్వ సంస్థల ద్వారా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, ట్రిబుల్ ఐటీ ని పామూరు మండలంలో గతంలో శంకుస్థాపన చేసిన దూబగుంట గ్రామంలోని పనులు ప్రారంభించి పూర్తి చేయాలని, తల్లికి వందనం పథకాన్ని కార్పోరేట్ విద్యాసంస్థల్లో కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మాత్రమే వర్తింపచేయాలని, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివేల చర్యలు తీసుకోవాలని, యానాదులకు ఐటీడిఏ ప్రాజెక్టు ఉపకేంద్రాన్ని ఒంగోలు లో ఏర్పాటుచేసి 90% సబ్సిడీపై ఎస్టీలకు రుణ సదుపాయం కల్పించాలని, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లు గా మార్చిన కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ వెంటనే లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగించాలని, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా మహాసభలలో తీర్మానాలను ఏకగ్రీవంగా ప్రతినిధులు ఆమోదించారు.

నిరుద్యోగ భృతి ఎక్కడ..?

- యువతను మోసం చేసిన చంద్రబాబు
- రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తి
- బాధ్యతగల ప్రతిపక్షంగా ప్రజల పక్షాన వైసీపీ పోరాటం ఆగదు
- యువత పోరు కార్యక్రమంలో వైసీపీ నేతలు

విశాలాంధ్ర -ఒంగోలు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన నేటికీ నిరుద్యోగ భృతి అమలు చేయలేదని వైసిపి నాయకులు ధ్వజమెత్తారు. వైసిపి యువత పోరు కార్యక్రమంలో భాగంగా ఒంగోలులోని అంబేద్కర్ భవన్ నుండి కలెక్టరేట్ వరకు వైసీపీ శ్రేణులు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాడిపత్రి చంద్రశేఖర్, ఒంగోలు నియోజక వర్గం వైసిపి ఇన్చార్జ్ చుండూరి రవిబాబు, మార్కాపురం నియోజకవర్గం ఇంచార్జ్ అన్నా వెంకట రాంబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బాధ్యతలు వచ్చి యువతను దగా చేసిందన్నారు. అన్ని రంగాలలో టిడిపి ప్రభుత్వం అట్టర్ ప్లాప్‌గా నిలిచింది అన్నారు. రైతులు, విద్యార్థులు, యువత, వ్యాపార వర్గాలు, ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు నాయుడు మోసం చేశారన్నారు. ఇచ్చిన హామీలను ఒకటి నెరవేర్చలేదన్నారు. నిరుద్యోగ భృతి కింద గత ఏడాది రాష్ట్రంలోని యువతకు కూటమి ప్రభుత్వం రూ. 7200 కోట్లు బకాయి పడ్డారన్నారు. ఈ ఏడాది మరో 7200 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం యువతకు బకాయి ఉన్నారన్నారు. అలాగే 4400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్, 220 కోట్లు వసతి దీవెన బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం యువతకు విద్యార్థులకు అప్పుగా ఉందన్నారు. బాధ్యతగల ప్రతిపక్షంగా వైసిపి పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భవన్ నుండి కలెక్టరేట్ వరకు భారీగా విద్యార్థులు, యువత, వైసీపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు.

మోసాలపై యువత అప్రమత్తం కావాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం పార్టీ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు అన్నారు. సోమవారం వైయస్సార్ పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపు అన్ని జిల్లా కేంద్రాల వద్ద యువత పోరు నిర్వహిస్తున్నందున మండలం నుండి వైయస్సార్ పార్టీ నాయకులు సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, తాతపూడి నాని, ఎలుక రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు రైతులకు అందేలా చూడాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే ప్రభుత్వ పథకాలు రైతులకు అందేలా చూడాలని దర్శి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కే.బాలాజీ నాయక్ అన్నారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో సోమవారం ఆర్.ఎస్.కె సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆర్ ఎస్ కే సిబ్బంది గ్రామాల్లో ఉండి రైతులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. పచ్చి రొట్ట విత్తనాలు రైతులకు అందించి వాటి ప్రాముఖ్యత గూర్చి రైతులకు వివరించాలని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి అనుమోలు తిరుమలరావు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ కొరకు రైతులందరికి ఈ కేవైసీ చేయాలన్నారు. ముందుగానే ఎరువుల అవసరాన్ని రైతులకు తెలియజేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వేమూరి శ్రీ కీర్తి, వీఏఏలు వైవి కృష్ణారెడ్డి, జై ఆంజనేయులు, డి రాము, ఎం త్యాగరాజు, గజ్జె ప్రదీప్, వై రాదామని, ఎం తిప్పేస్వామి, బి అనిల్ కుమార్, కే క్రాంతి రత్న, కే గిరిబాబు, ఎంపీఈఓ బీవీ నరేంద్ర, ఎస్.కె అబ్దుల్ రజాక్, తదితరులు పాల్గొన్నారు.

పూల సుబ్బయ్యకు ఘన నివాళి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : వెలుగొండ ప్రాజెక్టు స్ఫూర్తి దాత పూల సుబ్బయ్యకు సీపీఐ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. సోమవారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో పూల సుబ్బయ్య 38వ వర్ధంతి వేడుకలు నిర్వహించి అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటాలు చేశాడని అన్నారు. ఏఐటీయూసీ లో కూడా కీలక పాత్ర పోషించాడని అన్నారు. 1962, 1967లలో జరిగిన శాసనసభ ఎన్నికలలో యర్రగొండపాలెం నియోజకవర్గం నుండి కమ్యూనిస్ట్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడి ఆ ఎన్నికలలో గెలుపొందాడన్నారు. సాగు, తాగు నీటి సౌకర్యాలు లేక కరువు తాండవిస్తున్న ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతానికి కృష్ణానది జలాలను తరలించాలని ఆయన పెద్ద ఎత్తున ఉద్యమాలను నడిపాడన్నారు .ఆయన కృషి ఫలితంగానే ఎన్.టి.రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభమయ్యింది అన్నారు. ఈ ప్రాజెక్టు కోసం అహర్నిశలు పాటుపడిన పూల సుబ్బయ్య పేరును దానికి పెట్టాలనే ప్రజల డిమాండును అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి అంగీకరించి వెలుగొండ ప్రాజెక్టు కు పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు అని నామకరణం చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, నక్కా తిరుపతయ్య పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బాపట్ల బ్రాంచ్-00815, బాపట్ల, బాపట్ల జిల్లా-522101

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1) ననుసరించి (స్థిరాస్తి కొరకు)

NPA : EB-MSME-TL A/c No. 40786970306

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి **తేది.15.04.2025 నాటికి రూ. 14,24,396/- (అక్షరాల పద్నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల మూడు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే) ప్లస్ తేది. 15.04.2025** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీతో ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **యూనిట్ చిరునామా :** M/s గృహలక్ష్మి వే బ్రిడ్జ్, ప్రొప్రయిటర్: శ్రీ చెన్నుపాటి శ్రీనివాసరావు, తండ్రి: వెంకటేశ్వర్లు, డోర్ నెం: 4-4-1, అప్పికట్ల, బాపట్ల జిల్లా, పిన్ కోడ్: 522310. **ఋణగ్రహీత చిరునామా:** శ్రీ చెన్నుపాటి శ్రీనివాసరావు, తండ్రి: వెంకటేశ్వర్లు, ప్రొప్రయిటర్: M/s గృహలక్ష్మి వే బ్రిడ్జ్, డోర్ నెం: 4-4-1, అప్పికట్ల, బాపట్ల జిల్లా, పిన్ కోడ్: 522310. **హామీదారు చిరునామా:** శ్రీమతి చెన్నుపాటి గృహలక్ష్మి, భర్త: శ్రీ చెన్నుపాటి శ్రీనివాసరావు, డోర్ నెం: 4-4-1, అప్పికట్ల, బాపట్ల జిల్లా, పిన్ కోడ్: 522310 వార్లను కోరుతూ **తేది.15.04.2025 న డిమాండ్ నోటీసును** జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది **18.06.2025** న **లాంఛనాత్మకంగా స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా **తేది.15.04.2025 నాటికి రూ. 14,24,396/- (అక్షరాల పద్నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల మూడు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే)** తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బాపట్ల బ్రాంచ్, బాపట్ల, బాపట్ల జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించదమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

తేది. 28.06.2011, వైడ్ రిజిష్టర్డ్ దాక్యుమెంట్ నెం. 3056/2011 ప్రకారం శ్రీమతి చెన్నుపాటి గృహలక్ష్మి, భర్త: శ్రీనివాసరావు పేరున గల ఆస్తి.

నరసరావుపేట ఆర్.డి. ,బాపట్ల సబ్-జిల్లా, భర్తిపూడి పంచాయతి, భర్తిపూడి గ్రామం, డి.నెం. 95/7 లో 1-42 సెంట్లలో, మింజుమలె ఎ. 0-60 సెంట్లు, డి.నెం. 95/8 లో ఎ. 1-42 సెంట్లు, డి.నెం. 95/9 లో ఎ. 0-38 సెంట్లు. మొత్తం విస్తీర్ణం ఎ. 2-40 సెంట్లు, భూమి కొలత ప్రకారం 2-44 ⅓ సెంట్లు. ఎ. 2-44 ⅓ సెంట్లు లో ఎ. 0-20 సెంట్లు భూమి విస్తీర్ణంలో M/s గృహలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్ (ఆయిల్ బంక్) మరియు ఎ. 0-11 సెంట్ల వే బ్రిడ్జ్ బిల్డింగ్. **హద్దులు: తూర్పు:** రైల్వే పోరంబోకు భూమి, **పశ్చిమ:** ... **ఉత్తరం:** రైల్వే పోరంబోకు భూమి, **పశ్మి తూర్పు:** రైల్వే పోరంబోకు భూమి, **దక్షిణం:** లంబాడి ఛానల్ కట్ట, **పడమర:** G.B.C రోడ్డు, పంట కాలువ, **ఉత్తరం:** మల్లంపాటి అప్పారావు యొక్క భూమి.

తేది : **18.06.2025**
ప్రదేశం : బాపట్ల

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రైస్ కార్డుల దరఖాస్తులు పూర్తిచేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైస్ కార్డులు లేనివారు రైస్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత కార్యాలయంలో అందజేయాలని తహసీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వీఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పలు రకాల సమస్యల కొరకు ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించాలన్నారు. భూమి లేని రైతులు కౌలు కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు పూర్తిచేసి వారికి కౌలు కార్డులు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు దయానందం, బ్రహ్మ తేజ, రాఘవరెడ్డి, అయ్యప్ప రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, బ్రహ్మ తేజ, నాగేశ్వరరావు, కోటయ్య, సుజాత, పెద్దన్న, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

వెలుగొండ ప్రాజెక్టు స్ఫూర్తిదాత పూల సుబ్బయ్య

విశాలాంధ్ర-త్రిపురాంతకం : వెలుగొండ ప్రాజెక్టు స్ఫూర్తి దాత కామ్రేడ్ పూల సుబ్బయ్యకు సీపీఐ నాయకులు ఘన నివాళి అర్పించారు. సీపీఐ మండల కార్యదర్శి దాసరి మల్లికార్జున ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయంలో సోమవారం పూల సుబ్బయ్య 38వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి దాసరి మల్లికార్జున మాట్లాడు తు విద్యార్థి దశలో 1949లో ఇతడు అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎ.ఐ.ఎస్.ఎఫ్)లో సభ్యుడిగా ఉన్నాడు అన్నారు. ఆ సమయంలోనే కమ్యూనిస్ట్ పార్టీ సభ్యత్వం స్వీకరించాడు. మార్కాపురంలో న్యాయవాదిగా ఉంటూ తాలూకాలో ఉన్న అతివాద యువకులను పార్టీలోకి సమీకరించాడు. 1956 నుండి మార్కాపురం తాలూకా పార్టీ కార్యదర్శిగా, తరువాత జిల్లా పార్టీలోను, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శిగా భారతః కమ్యూనిస్ట్ పార్టీలో కీలక పదవులు చేపట్టారన్నారు. 1962, 1967లలో జరిగిన శాసనసభ ఎన్నికలలో ఎర్రగొండపాలెం నియోజకవర్గం నుండి కమ్యూనిస్ట్ పార్టీ తరపున అభ్యర్థిగా నిలబడి ఆ ఎన్నికలలో గెలుపొందాడన్నారు. 1978 శాసనసభ ఎన్నికలలో తిరిగి మార్కాపురం నుండి నిలబడి మూడవసారి శాసనసభ సభ్యునిగా ఎన్నికైనాడు. సాగు, తాగు నీటి సౌకర్యాలు లేక కరువు తాండవిస్తున్న ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతానికి కృష్ణానది జలాలను తరలించాలని ఇతడు పెద్ద ఎత్తున ఉద్యమాలను నడిపిన నాయకుడు పూలసుబ్బయ్య అని అన్నారు.ఆయన కృషి ఫలితగానే ఎన్.టి.రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభమయ్యింది అన్నారు. పూల సుబ్బయ్య పేరును దానికి పెట్టాలనే ప్రజల డిమాండును అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి అంగీకరించి వెలుగొండ ప్రాజెక్టుకు పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు అని నామకరణం చేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి వై తిరుమలయ్య,పట్టణ కార్యదర్శి కాశీం, సీనియర్ నాయకులు పవన్ కుమార్, శ్రీను,నాగేశ్వరరావు, బాబు,రాజు పాల్గొన్నారు.

విశాఖపట్నం యువత పోరులో కదిరి

విశాలాంధ్ర-సిఎస్‌పురం : సంవత్సర కాలంగా ఉద్యోగం, ఉపాధి నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను కూటమి ప్రభుత్వం మోసం చేస్తున్నదని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. సోమవారం విశాఖపట్నంలో వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో జరిగిన యువత పోరు కార్యక్రమంలో కదిరి బాబురావు పాల్గొన్నారు. భారీఎత్తున నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. కదిరి బాబురావు మాట్లాడుతూ 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామన్న చంద్రబాబు అవి ఏమయ్యాయో చెప్పాలని ప్రశ్నించారు.నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నేటికి ఇవ్వలేదని రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి 3 వేలు చొప్పున ఏడాదిలో 36 వేలు బకాయిలు పడ్డారని 20 లక్షలు ఉద్యోగాలు ప్రక్కన పెడితే 4 లక్షల ఉద్యోగాలు పీకేశారు అని విమర్శించారు. దేశానికి భవిష్యత్తుయువత, విద్యార్థులేనని వారి భవిష్యత్ ను అంధకారంలోకి మారుస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి అయినా పెన్షన్, తల్లికి వందనం తప్పా ఇంకేమి అమలు చేయలేదు. అధికారంలో ఉన్నా లేక పోయినా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగే పార్టీ వైఎస్సార్ సిపి అని అన్నారు.

ప్రజా సమస్యల విజ్ఞప్తులకు ఐదు అర్జీలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార విజ్ఞప్తుల దినం కు ఐదు అర్జీలు వచ్చాయని తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ తెలిపారు. అందులో మూడు అర్జీలు ఆధార్ నెంబర్లు ఒకరి పేరు మీద మరొకరి ఆధార్ నంబర్లు పడ్డాయని వాటిని సరిచేయాలని, మరో రెండు అర్జీలు పొలాన్ని ఆన్లైన్ చేయాలని అర్జీలు అందినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఆర్.శ్రీకాంత్, మండల సర్వేయర్ సిహెచ్ కోటం రాజు, ఎంఆర్ఐ వీఎస్ ఆర్ మూర్తి సీనియర్ అసిస్టెంట్ పోగుల శేషగిరిరావు, జూనియర్ అసిస్టెంట్ వాటపల్లి కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీనివాసరెడ్డికి స్వాగతం పలికిన ఏపీయూడబ్ల్యూజే

విశాలాంధ్ర-ఒంగోలు : ఈ నెల 24,25,26వ తేదీలలో ఒంగోలులో జరుగనున్న ఏపీయుడబ్లుజే 36వ రాష్ట్ర మహాసభలలో పాల్గొనేందుకు నేడు ఒంగోలు చేరుకున్న సందర్భంగా రైల్వే స్టేషన్‌లో ఐజెయు అధ్యక్షులు, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస రెడ్డి, సెమినార్ ప్రధాన స్పీకర్ ఎం.నరసింహ మూర్తిలను యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు పూల బొకే అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఐవి సుబ్బారావు వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అలుగుల సురేష్, ప్రకాశం, బాపట్ల జిల్లాల యూనియన్ అధ్యక్షులు ఎన్ వి.రమణ, సిహెచ్ రాంబాబు, జిల్లా కార్యదర్శి డి.కనకయ్య, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి.వెంకట రావు, ఉపాధ్యక్షులు ఎస్ కె ఇస్తేకర్ భాష, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మారెళ్ళ మురళి, యూనియన్ నాయకులు మండవ లక్ష్మీ ప్రసాదులు వున్నారు.

ఫైబర్ నెట్ తీగను బాగు చేయించండి

విశాలాంధ్ర - తాళ్లూరు: మండల కాంప్లెక్స్‌లకు ఫైబర్ నెట్ సేవలు అందించారు. కాని వాటి మరమ్మతులకు గురయిన సమయంలో మాత్రం పట్టించుకోవటం లేదు. కనీసం మండల స్థాయి అధికారులు కూడ వారాల తరబడి నెట్ సేవలు అందక పోయినా సరే వాటిని బాగు చేయిందామన్న కనీస చర్యలు ఉండటం లేదు. దీంతో నిత్యం వివిధ రకాల వీడియో కాన్ఫిరెన్స్‌లు జిల్లా స్థాయి అధికారులు నిర్వహిస్తుండటంతో వాటికి హాజరు అయ్యేందుకు తమకు అనుకూలమైన మండలాల వద్దకు అధికారులు వెళ్ల వలసి వస్తుంది. దీంతో మండలంలో ఆయా శాఖల వద్దకు వివిధ పనులపై వస్తున్న ప్రజలకు ఖాళీ కుర్చీలు దర్శన మిస్తున్నాయి. ఇదేమిటంలే వీడియో కాన్ఫిరెన్స్‌లకు ఇతర మండలాలకు వెళ్లారనే సమాధానం వస్తున్నది. ఇప్పటికైనా సరే బిఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి మండల కార్యాలకు వస్తున్న ఫైబర్ నెట్ సేవలు సక్రమంగా అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

కష్టజీవుల పత్రిక 'విశాలాంధ్ర'

విశాలాంధ్ర - ఒంగోలు : అణగారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం గత ఏడు దశాబ్దాలకు పైగా నిరంతం కృషి చేస్తూ కష్టజీవుల పత్రికగా సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపు పొందిన దినపత్రిక 'విశాలాంధ్ర' అని ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయుడబ్లుజే) రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు అన్నారు. విశాలాంధ్ర 73వ వార్షికోత్సవం సందర్భంగా విశాలాంధ్ర జిల్లా కార్యాలయంలో బ్యూరో ఇంచార్జి ఏ.సురేష్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై కేక్ కట్ చేశారు.

అనంతరం ఐవి సుబ్బారావు మాట్లాడుతూ 7 దశాబ్దాల కాలంలో రాష్ట్రంలో ఎన్నో పత్రికలు ఆవిర్భవించి, కనుమరుగు కాగా ఒక్క విశాలాంధ్ర మాత్రం ఎదురు లేకుండా ప్రజల మధ్యన నిరంతరం తిరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎపియుడబ్ల్యూజే బాపట్ల, ప్రకాశం జిల్లాల అధ్యక్షులు సిహెచ్ రాంబాబు, ఎన్ వి రమణ, కార్యదర్శి డి.కనకయ్య, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి. వెంకట రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె ఇస్తేకర్ భాష, యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు విజయ కుమార్, ఎస్ కె హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పూల సుబ్బయ్య ఆశయాల కోసం పనిచేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపు

విశాలాంధ్ర-మార్కాపురం : కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీలో చేరి అలుపెరగని పోరాటాలను నిర్వహించిన సీపీఐ నాయకులు పూలసుబ్బయ్య ఆశయాల కోసం కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దివంగత నేత పూలసుబ్బయ్య 38వ వర్ధంతి సభ సోమవారం స్థానిక పూలసుబ్బయ్య శాంతి భవనంలో నియోజకవర్గ పార్టీ కార్యదర్శి ఎస్‌కె కాశిం అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ నాడు ఉన్నత ఉద్యోగాన్ని సైతం వదులుకొని ప్రజా సేవకు అంకితం కావాలనే దృఢ సంకల్పంతో సీపీఐలో చేరి తుది శ్వాస వరకు అదే పార్టీలో కొనసాగిన గొప్పనేత పూలసుబ్బయ్య అని అన్నారు. ప్రజా పోరాటాలు నిర్వహిస్తూనే మరోవైపు నీతి నిజాయితీ, నిబద్ధతతో పేదల పక్షాన రాజీలేని పోరాటాలను కొనసాగించారని ఆయన గుర్తు చేశారు. నిరంతరం కరువు కాటకాలతో సతమతమవుతున్న పశ్చిమ ప్రకాశానికి వరప్రసాదమైన శ్రీ పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం స్వర్గీయ గుజ్జుల యలమందారెడ్డి, సానికొమ్ము కాశిరెడ్డి, రావులపల్లి చెంచయ్య తదితర నాయకులతో కలిసి పూలసుబ్బయ్య అనేక ఉద్యమాలు చేపట్టారని, పోరాటాల ఫలితంగానే వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని ఆయన అన్నారు. ప్రాజెక్టు పనులు ప్రారంభించి మూడు దశాబ్దాలు దాటుతున్నప్పటికీ నేటికీ పూర్తి కాకపోవడం దారుణమని ఈ ప్రాజెక్టు నిర్మాణం పట్ల అటు టీడీపీ, ఇటు వైసీపీలకు చిత్తశుద్ధి లేదని ఆయన విమర్శించారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా వేసిన పంటలు పండక పంటకోసం తెచ్చిన అప్పులు తీర్చలేక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పశ్చిమ ప్రాంత ప్రజానీకానికి వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి కావడం ద్వారానే శాశ్వత పరిష్కారం లభిస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ఆందోళన, పోరాటాలే శరణ్యమని కావున ఆ దిశగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మించాలని అన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి మాట్లాడుతూ పాలకవర్గాలు అనుసరిస్తున్న తిరోగమన విధానాల ఫలితంగా రైతాంగం సంక్షోభంలో కూరుకుపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె నాసరయ్య మాట్లాడుతూ పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప ఉద్యమనేత పూలసుబ్బయ్య అని అన్నారు. సీపీఎం డివిజన్ కార్యదర్శి డి సోమయ్య మాట్లాడుతూ పార్టీలకు వర్గాలకు రహితంగా అన్ని వర్గాల ప్రజలు ఆదరించే నేత పూలసుబ్బయ్య అని అన్నారు. స్వర్గీయ పూలసుబ్బయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు ఆయన కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ పూలసుబ్బయ్య కుమార్తె పూల సునందిని, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కొండయ్య, మాజీ కౌన్సిలర్ చిత్తారి పెద్దన్న, సీఐటీయూ జిల్లా కార్యదర్శి డీకెఎం రఫీ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు ధృవపత్రాలు తప్పనిసరి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలన్నీ కలిగి ఉండాలని చందోలు ఎస్సై వెంకట శివ కుమార్ సూచించారు.సోమవారం రెడ్డిపాలెం టోల్గేట్ సమీపంలో వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని చెప్పారు. డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్,వాహన రిజిస్ట్రేషన్ పత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహ నాలు నడపరాదన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.వాహనదారులు తమ వాహనాలకు సంబంధించి పెండింగ్‌లో నున్న ఈ-చలనాలను వెం టనే చెల్లించాలని ఎస్ఐ సూచించారు. ఎస్సై వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - పర్చూరు : క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన ఉండాలని ఉప్పుటూరు హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ గ్రామస్తులకు అవగాహన కలిగించారు.మండలంలోని ఉప్పుటూరు గ్రామంలో సోమవారం క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమంలో హోమియో వైద్యాధికారి మాట్లాడుతూ క్షయ అనేది కేవలం ఊపిరితిత్తులకే కాకుండా ఎముకలు, మెదడు, కిడ్నీలు వంటి ఇతర అవయవాలకు కూడా వస్తుందని,ఎవరైనా అలసట,ఆకలి మందగించడం,విపరీతంగా బరువు కోల్పోవడం, తెమడా లేదా రక్తంతో కూడిన దగ్గు మూడు వారాలకు పైబడి ఉండడం, ఛాతిలో నొప్పి,సాయంత్రం పూట జ్వరం,రాత్రులు ఎక్కువగా చెమట పట్టడం వంటి లక్షణాలు ఉంటే టి.బి అయ్యే అవకాశం ఉంటుందని, కాబట్టి ఖచ్చితంగా వైద్య పరీక్షలు చేయించుకుని,తగు జాగ్రత్తలు పాటించాలని,టి.బి వ్యాధి పట్ల శ్రద్ధ వహించి,టి.బి రహిత సమాజాన్ని నిర్మించడానికి పునాదులు వేయాలన్నారు.

అక్రమణలను తొలగించాలి

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని పేటేరు గ్రామంలో ఆర్అండ్‌బి రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఆక్రమణలను తొలగించాలని ఉరిమి శ్రీనివాసరావు రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారిణి రామ లక్ష్మికి వినతి పత్రం అందజేశారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ పరిష్కార వేదికకు వివిధ సమస్యలపైపది అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో కార్యాలయ సిబ్బంది తెలిపారు.

సాధు నగర్ వద్ద లారీ బోల్తా

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి నార్కెట్పల్లి రాష్ట్రీయ రహదారి అద్దంకి మండలం సాధు నగర్ వద్ద సోమవారం లారీ బోల్తా పడింది. హైదరాబాద్ పోతున్న లారీ అదుపుతప్పి రోడ్డు మార్జిన్‌లో బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. డ్రైవర్ నిద్ర మత్తు వల్లే ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు.

మంత్రి లోకేష్‌కు జె.పంగులూరులో ఘనస్వాగతం

విశాలాంధ్ర - జె.పంగులూరు : ఇంకొల్లు పర్యటనకు వెళ్తూ మార్గం మధ్యలో జె.పంగులూరు చేరుకున్న రాష్ట్ర ఐటీ,మానవ వనరుల,విద్య శాఖ మంత్రి నారా లోకేష్‌కు జె.పంగులూరు మండల ప్రజలు,పార్టీ శ్రేణులు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. మండలంలోని ముప్పవరం గ్రామంలోకి ప్రవేశించిన దగ్గర నుండి పంగులూరు, ఆరికట్లవారి పాలెం, గంగవరం గ్రామాల్లో మంత్రి లోకేష్‌కు పుష్పగుచ్ఛాలు, పూలమాలలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు దారి పొడవునా స్వాగతం పలికారు. ప్లకార్డులు,ఫ్లెక్సీలతో పాటు బాణసంచా కాల్చుతూ సంబరాలు చేశారు.పంగులూరులో మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి రామారావు విగ్రహానికి పూలమాలలు వేసిన మంత్రి లోకేష్ దారి పొడవునా ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగుతూ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి,సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.ఆయన వెంట రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,టిడిపి నాయకులు ఉన్నారు.

తాళ్లూరు పీహెచ్‌సీ వైద్యునిగా ప్రవీణ్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - తాళ్లూరు: తాళ్లూరు పీహెచ్‌సీ వైద్యునిగా టి.ప్రవీణ్ సోమవారం బాధ్యతలు చేప ట్టారు. కురిచేడు పీహెచ్‌సీలో వైద్యునిగా పనిచేస్తూ తాళ్లూరుకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న పీహెచ్‌సీ వైద్యాధికారి ఖాదర్ మాస్తాన్ బి ఒంగోలు రిమ్స్‌కు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించే మెరుగైన వైద్యసేవలు అందిస్తానని తెలిపారు.

దళితులకు, ముస్లింలకు రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్రంలో దళిత,ముస్లిం వర్గాలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరుతూ చీరాల తహశీల్దార్ కార్యాలయం వద్ద దళిత బహుజన పార్టీ నాయకులు ఆందోళన చేశారు.ఈ సందర్భంగా దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని మాట్లాడుతూ మంగళగిరిలో రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న దళితులపై కొందరు పసుపు నీళ్లు చల్లడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అధికారి దళిత ఉద్యోగిని నేలపై కూర్చోబెట్టి పనులు చేయించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. రాష్ట్రంలో అనేక చోట్ల దళిత,ముస్లింలకు తీవ్రమైన అవమానం జరుగుతుందనీ వివక్షతను మాన్పేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రహీం,ఇక్బాల్,సుబ్బారావు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన దివాస్

విశాలాంధ్ర - రేపల్లె : ఘనంగా భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివాస్.రేపల్లె పట్టణంలో 9,10,21,22,23 వార్డుల్లో కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి రేపల్లె టౌన్ ప్రెసిడెంట్ వాకా శివరాం ప్రసాద్,పట్టణ ప్రధాన కార్యదర్శి మొద్దు సురేష్,బాపట్ల జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు బేతపూడి వెంకటేశ్వరరావు,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు (బాబు),బిజెపి సీనియర్ నాయకులు పిన్ని సాంబశివరావు,అన్నం సాయి వరప్రసాద్,సింహాద్రి మాణిక్ రావు, మాజేటి వరప్రసాద్, రేపల్లె టౌన్ సోషల్ మీడియా కనికచర్ల లక్ష్మీప్రసాద్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

– నగరం గ్రామంలో బిజెపి రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంకొల్లు మాణిక్యరావు ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాణిక్యరావు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు శ్యాంప్రసాద్ మొక్కజొని నెహ్రూ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఆర్టికల్ 370 చట్టాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి జన సంఘం పార్టీని స్థాపించి దేశంలో ఒకే రాజ్యాంగం ఒకే ప్రధాని ఒకే చట్టం ఉండాలని ఆశించిన గొప్ప జాతీయ వాది అని మాణిక్యరావు ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.

అద్దంకి పీహెచ్‌సీలో సదరం సేవలు నిలుపుదల

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి సామాజిక ఆరోగ్య కేంద్రంలో మూడు నెలల నుంచి సదరం సేవలు నిలిచిపోయాయి. గత ప్రభుత్వంలో అద్దంకి సిహెచ్సి కేంద్రంగా ప్రతి బుధవారం చీరాల బాపట్ల నుంచి వైద్యులు వచ్చి సదరం వైద్య పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు జారీ చేసేవాళ్లు. సదరం సేవలు నిలిచిపోవడంతో ప్రత్యేక అవసరాలు కలిగిన వారు సదరం వైద్య పరీక్షల కోసం చీరాల బాపట్ల వెళ్లే పరిస్థితి ఏర్పడింది.సిహెచ్సిలో సదరం సేవలు పునః ప్రారంభించాలని అంగవైకల్యం వినికిడి లోపం బుద్ధి మాంద్యత కలిగిన వారు కోరుతున్నారు. పింఛన్లకు దరఖాస్తులు చేసుకోవాలంటే సదరం సర్టిఫికెట్లు అవసరమై, ప్రత్యేకఅవసరాలుకలిగినవ్యక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

భరత జాతి ముద్దుబిడ్డ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : భారత దేశం విశ్వగురుగా అవతరించాలని కలలు కన్న భరతజాతి ముద్దుబిడ్డ భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని భాజపా నాయకులు అన్నారు.చీరాల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆయన వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కాశ్మీర్ విలీనాన్ని తప్పుల తడకగా కాంగ్రెస్ పార్టీ ఆమోదిస్తే అందుకు వ్యతిరేకించి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత దేశ అభివృద్ధి కోసం భారతీయ జనసంఘ్‌ను స్థాపించారన్నారు.కాశ్మీర్‌కు యాత్ర చేస్తుంటే అరెస్టు చేసి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన మరణానికి కారణం అయ్యిందన్నారు.ఆయన బలిదానాన్ని భారతీయులు తమ హృదయాలలో నింపుకున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మువ్వల వెంకట రమణారావు, పింజల భరణీరావు, గుద్దంటి భవాని,కాకర్ల వేంకటేశ్వరరావు, భాజపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు రెండు అర్జీలు

విశాలాంధ్ర - చీమకుర్తి : చీమకుర్తి మండలం ఎమ్మార్వో ఆఫీసులో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి రెండు అర్జీలు వచ్చాయని ఎమ్మార్వో డి. బ్రహ్మయ్య తెలియజేశారు. వచ్చిన అర్జీలు అన్ని కూడా పొలాల పార్టీషన్‌కు సంబంధించినవని తెలియజేశారు. ఎమ్మార్వో డి. బ్రహ్మయ్య మాట్లాడుతూ మన మండలంలో ఉన్న పొలాల్లో యజమానుల సమస్యలను తీర్చి వారికి పాసు పుస్తకాలు అందజేశామని, ఈ కార్యక్రమం 70% వరకు పూర్తి చేశామని ఆయన తెలిపారు.

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపండి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : విద్యార్థులను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు పంపాలని పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉప్పలదిన్నె గోపీనాథ్ కోరారు.పట్టణంలోని శ్రీనివాస కాలనీలోని ఎస్.ఎన్.పి మున్సిపల్ మోడల్ ఎలిమెంటరీ స్కూల్లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేపల్లి రాధాకృష్ణ మిత్ర విద్య కిట్లు విద్యార్థులకు పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉప్పలదిన్నె గోపీనాథ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులకు పంపిణీ చేస్తున్న స్కూల్ బుక్స్,బ్యాగులు,ఎంతో నాణ్యత కలిగినవన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి,బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మకి కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రులుగా మన వంతు బాధ్యతగా చేయవలసిన పని బడి ఈడు పిల్లలను ప్రతిరోజు క్రమం తప్పకుండా పిల్లలు స్కూల్‌కి వెళ్తున్నారా లేదా, వారి చదువు ఎలా ఉంటుందని పర్యవేక్షించుకోవాల్సిన బాధ్యత,మన పైన ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిని,విద్యార్థులను గవర్నమెంట్ స్కూల్‌కి పంపి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయవలసిందిగా ఉపాధ్యాయులకు మన వంతు సహకారం అందించాలని కోరారు.పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటరత్నం మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే కిట్ల విలువలను విద్యార్థులకు వివరిస్తూ చదువును కష్టంతో కాదు,ఇష్టంతో చదవాలని మీ భవిష్యత్తును ఉన్నత శిఖరాలకు తీర్చిదిద్దుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కారానికి లిఖితపూర్వకంగా తెలుగులోనే బదులు ఇవ్వాలి

విశాలాంధ్ర - బాపట్ల : పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసిన ప్రతి అర్జీదారుని సమస్య పరిష్కారమైన తదుపరి లిఖితపూర్వకంగా తెలుగులోనే బదులు ఇవ్వాలని జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ చెప్పారు.పిజిఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో డిఆర్ఓ అధ్యక్షతన జరిగింది.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు లిఖితపూర్వకంగా అధికారులకు వినతిపత్రాలను అందించారు. మా సమస్యల పరిష్కరించాలంటూ అభ్యర్థించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తామని జిల్లా రెవెన్యూ అధికారి హామీ ఇచ్చారు.గడువులోగా అర్జీలు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు.పెండింగ్‌లో లేకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిష్కరించిన తదుపరి వారికిచ్చే ధ్రువీకరణ పత్రం తెలుగులోనే ఉండాలన్నారు.70 శాతం అర్జీలకు సక్రమంగా సమాధానం ఇవ్వడం లేదని ఆయన చెప్పారు.పీజీఆర్ఎస్ అర్జీలపై నిర్లిప్తంగా ఉండరాదన్నారు.అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. పిజిఆర్ఎస్ అర్జీలపై ఆడిట్ నిర్వహించాలన్నారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంతో పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి. గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంస్మరణ సభలో పాల్గొన్న కేపీ

విశాలాంధ్ర - బేస్తవారిపేట : బేస్తవారిపేట ఎంపీపీ వేగినాటి ఓసు రారెడ్డి మాతృమూర్తి కీ.శే. మంగమ్మ పెద్ద కర్మ కార్యక్రమం సందర్భంగా భాజీ పురం గ్రామంలో వారి నివాసంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి పాల్గొని మంగమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అంధకారంలో పెనుమూడి - పులిగడ్డ వారధి

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె నుండి కృష్ణాజిల్లా వైపు వెళ్లే పెనుమూడి-పులిగడ్డ వారధిపై కొంతకాలంగా బ్రిడ్జిపై లైట్లు వెలగక రాత్రి వేళల్లో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురి అవ్వడం చనిపోవడం, ఆసుపత్రి పాలు అవటం జరుగుతున్నా, సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.పెనుమూడి వారధి దాటిన తర్వాత చెక్‌పోస్ట్ వద్ద ఉన్న సీసీ కెమెరాలు కూడా మరమ్మతుకు నోచుకోవడం అవి పని చేయకపోవడంతో రాత్రి వేళల్లో లారీలలో, ట్రాక్టర్లలో ఇసుక మట్టి అక్రమ రవాణా అంతేకాకుండా రేషన్ బియ్యం మాఫియా జోరుగా సాగుతూ ఉంది.అంతేకాకుండా వారధిపై ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలకు మెర్కురి లైట్లు చాలా కాలంగా వెలగటం లేదని రాత్రి సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాల లైటులకు సరిగా రహదారి కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న సందర్భాలు ఈ వారధి పై తరచూ జరుగుతున్నాయి. వాహనదారులు ప్రమాదాలకు గురికావడం ఆసుపత్రిలో చేరి చికిత్స పొందడం తరచూ ఈ వారధిపై జరుగుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయి.సంబంధిత కాంట్రాక్టర్ నిఘా నేత్రాలను మరమ్మతులు చేయించడం గానీ వారధిపై వీధిలైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోకపోవడం పట్ల అటు కృష్ణాజిల్లా వాసులు,ఇటు ఉమ్మడి గుంటూరు జిల్లా రేపల్లె ప్రాంత ప్రజలు వాహనదారులు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత కాంట్రాక్టర్ గాని ప్రభుత్వ అధికారులు గానీ స్పందించి వారధిపై వీధిలైట్లు వెలిగే విధంగా నిఘా నేత్రాలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అటు కృష్ణాజిల్లా ప్రజలు,ఇటు ఉమ్మడి గుంటూరు జిల్లాలు రేపల్లె ప్రాంత ప్రజలు వాహనదారులు, బిజెపి సీనియర్ నాయకులు పిన్ని సాంబశివరావు కోరుతున్నారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేశ్‌ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా పరిధిలోని ఇంకొల్లు మండల పర్యటనలో మంత్రి నారా లోకేశ్ సోమవారం బాపట్ల జిల్లాకు విచ్చేశారు.జిల్లా ఎస్పీ ముందస్తు ప్రణాళికతో ఎక్కడ ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.నిఘా కోసం,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డ్రోన్ కెమెరాలతో ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ అధికారులకు తగిన ఆదేశాలు జారి చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ తగిన పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేసి మంత్రి జిల్లా పర్యటన ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తమకు అప్పగించిన విధులను సమర్థ వంతంగా నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

బదిలీ ఉద్యోగులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరిపాలన అధి కారిగా పనిచేసిన కె.లావణ్య కాకు మాను మండలంకి, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వర్ నాయక్ భట్టి ప్రోలు మండలానికి బదిలీ అయిన సందర్భంగా వారి ఇరువురి సేవలను కొనియాడుతూ సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఘనంగా సత్కరించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.బాబురావు అన్నారు. వారి స్థానంలో తుళ్ళూరు నుంచి పరిపాలన అధికారిగా చక్రధర రావు, సీనియర్ అసిస్టెంట్‌గా దిలీప్ వర్మరాజు బాపట్లకి బదిలీపై వచ్చారని వారికి స్వాగతం పలుకుతూ సన్మానం చేశారు.ఎంపిడిఓ బి.బాబురావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిపి చిన్నపోతుల హరిబాబు, ముక్కామల సాం బశివరావు, పంచాయతీ రాజ్ ఏఈ మోహనరావు, సాంబశివరావు, పల్నాటి శ్రీరాములు, జే.మరియమ్మ, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

'క్విస్'లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రారంభం

విశాలాంధ్ర - ఒంగోలు : ఒంగోలులోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డీపీ) సోమవారం ప్రారంభమైనట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి తెలిపారు. కళాశాలలోని రామానుజన్ సెమినార్ హాల్ లో ఐదు రోజుల పాటు ఈ కార్యక్రమం జరగనుంది. నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రెయినింగ్ అండ్ రిసెర్చ్,చెన్నై, క్విస్ ఇంజనీరింగ్ కాలేజి సంయుక్తంగా ఈ ఎఫ్ డీపీ నిర్వహిస్తున్నారు. దాంట్లో భాగంగా పెడగాగి స్ట్రాటజీస్ ఫర్ 21 సెంచరీ అనే అంశంపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించనున్నారు. ఎన్ఐటిటిఆర్‌కి చెందిన ప్రొఫెసర్ కె.ఎస్ గిరిధరన్, డాక్టర్ ఎం. అనిల్ కుమార్‌లు రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం మారుతున్న ట్రెండ్స్, విధానాన్ని బట్టి టీచింగ్ లో రావాల్సిన మార్పులు, విధానాలను ఈ ఐదు రోజుల కార్యక్రమంలో వివరించనున్నట్లు వాళ్లు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్య మెహర్ పర్యవేక్షిస్తున్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో హెచ్‌వోడీలు, డీన్‌లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

శ్యాంప్రసాద్ ముఖర్జీకి నివాళి

విశాలాంధ్ర - ఒంగోలు : "ఏక్ దేశ్ మే దో విధాన్ - ఏక్ దేశ్ మే దో నిశాన్ ఏక్ దేశ్ మే దో ప్రధాన్ నహీ చలేంగే నహీ చలేంగే" అంటూ కాశ్మీర్ కోసం పోరాడిన మహనీయులు, జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి. ఒంగోలులోని 37వ వార్డు, 39వ బూతు పరిధిలోని సమతానగర్ ఫస్ట్ లైన్ లో, 5వ మండలం 73వ వార్డు పరిధిలోని మారుతినగర్ 3వ లైన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన శ్యాంప్రసాద్ ముఖర్జీ పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అఖండ భారతదేశ స్ఫూర్తిని గుండెగుండెలోనూ రగిలించిన పేజ్ ములగుట్టు జాతీయవాది, నిరాండబరతకు నిదర్శనంగా నిలిచిన గొప్ప జననేత శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని ఆయన కొనియాడారు. ఆయన గొప్పతనాన్ని, చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం సూర్య కల్యాణ్ చక్రవర్తి మొక్కలు నాటి, మొక్కలను పంపిణీ చేశారు . ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.

మెడికల్ అధికారిగా ప్రవీణ

విశాలాంధ్ర-పెదకాకాని : మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్‌గా జి.ప్రవీణ సోమవారం విధుల్లో చేరారు. 1992 గుంటూరు మెడికల్ కళాశాల బ్యాచ్‌కి చెందిన ప్రవీణ జాగర్లమూడి, పిట్లలవానిపాలెం, చేబ్రోలు, అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్‌లో పని చేసి సాధారణ బదిలీపై వెనిగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చారు. గ్రామ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని, అవసరమైనచోట మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి రోగులకు సేవ చేస్తానని ఆమె తెలిపారు.

రైలు నుంచి జారి పడి ఒకరి మృతి

విశాలాంధ్ర-దాచేపల్లి : నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి ఓ ప్రయాణికుడు(30) ప్రమాదవశాత్తు జారి పడి మృతి చెందిన ఘటన నడికూడి జంక్షన్ పరిధిలో సోమవారం జరిగింది. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం.. లింగంపల్లి నుంచి నర్సాపూర్ వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు నడికూడి స్టేషన్‌కు చేరుకునే సమయంలో గేటు వద్ద కూర్చున్న ప్రయాణికుడు జారి కింద పడ్డాడు. తీవ్ర గాయాలైన సదరు వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇతను ఎరుపు గీరల చొక్కా, బుసుగు జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. గుర్తుతెలియని ఈ మృతుడి సమాచారం కోసం నడికూడి రైల్వే పోలీసుల 8074274484, 9949063960 నంబర్లకు ఫోన్ చేయలన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు జీఆర్పీ ఎస్సై శ్రీనివాసనాయక్, రైటర్ రామరాజు తెలిపారు.

అమ్మవారి గర్భాలయాలకు స్టీల్ గేట్ల ఏర్పాటు

విశాలాంధ్ర-దాచేపల్లి : శ్రీవీర్ల అంకమ్మతల్లి దేవస్థానంలో అమ్మవారి గర్భాలయాలకు భక్తులు ఉదయ్ కుమార్, సీతా మహాలక్ష్మీ దంపతులు రూ.లక్ష వ్యయంతో స్టీల్ గేట్లను చేయించి ముఖ ద్వారాల వద్ద ఏర్పాటు చేశారు. తొలుత అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'అతిసారం'పై అవగాహన

విశాలాంధ్ర- ఫిరంగిపురం : ఫిరంగిపురం ఎంపీడీఓ కార్యాలయంలో 'అతిసారాన్ని ఆపండి' అనే కార్యక్రమంపై మండల స్థాయి అధికారుల సమన్వయ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సి.యాని గ్రేస్, డాక్టర్ శ్వేత మాట్లాడుతూ అతిసార వ్యాధి గురించి గ్రామాలలో జులై నెల చివరి వరకు అవగాహనా కార్యక్రమాలు, 5 సంవత్సరాలు పిల్లలు ఉన్న ప్రతి ఇంటికి 2 ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు ఆరోగ్య కార్యకర్తల ద్వారా పంపిణీ చేయనున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ షాహేలా నర్గిస్, ఎంపీడీఓ, తహశీల్దార్, సీడీపీఓ, సీహెచ్ఓ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఇరాన్‌పై అమెరికా దాడులు.. వామపక్షాల నిరసన

విశాలాంధ్ర-మంగళగిరి : ఇరాన్‌పై అమెరికా బాంబు దాడులు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం మంగళగిరిలో సీపీఐ, సీపీఎం, సీపీఐ ఎంఎల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేసి, మానవహారం చేశారు. ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు మాట్లాడుతూ ఈ దాడులను ప్రపంచ వ్యాప్తంగా వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. అమెరికా ఇజ్రాయిల్ అనుకూల వైఖరిని విడనాడాలని కోరారు. అంతర్జాతీయ ఉద్రిక్తతలను మరింత పెంచడమే కాకుండా పశ్చిమ ఆసియా అస్థిరతకు దారి తీసే విధంగా అమెరికా సైనిక చర్యలు ఉన్నాయని అన్నారు. ప్రపంచ శాంతి కోసం ప్రపంచ మేధావులు పూనుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, చిన్ని సత్య నారాయణ, సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, సీనియర్ నాయకులు పిల్లల మర్రి నాగేశ్వర రావు, రంగా, శివ, సీపీఎం పట్టణ కార్యదర్శి వీవీ జవహర్‌లాల్, జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, సీనియర్ నాయకులు జేవీ రాఘవులు, పి.బాల కృష్ణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్య లు ఎం.బాలాజీ, పట్టణ నాయకులు ఎస్.గణేష్, సీపీఐ ఎంఎల్ నాయ కులు కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పదవులకే వన్నె తెచ్చిన జవ్వాది

విశాలాంధ్ర-మంగళగిరి : సమర్థవంతంగా నిర్వహిస్తూ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ పదవులకే వన్నె తీసుకొస్తున్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ అన్నారు. పెదవడ్లపూడి గ్రామ టీడీపీ కార్యాలయంలో సోమవారం నూతనంగా యార్డ్ చైర్మన్‌గా నియమితులైన జవ్వాదిని సుందరరావు యాదవ్, దేశం శ్రేణులు ఘనంగా సత్కరించారు. అనంతరం యాదవ్ మాట్లాడారు. కిరణ్ చంద్ రూరల్ తెలుగు యువత అధ్యక్షునిగా రెండుసార్లు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శిగా పదవులను సమర్థవంతంగా నిర్వహించి ఆ పదవులకు వన్నె తెచ్చే విధంగా పనిచేశారన్నారు. గ్రామంలో మంత్రి లోకేష్ స్ఫూర్తితో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజల మన్ననలు పొందారన్నారు. యార్డ్ చైర్మన్‌గా రైతులకు మేలు జరిగే విధంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మర్రి యేసుబాబు, చింకా కోటేశ్వరరావు, దానబోయిన రామారావు, శంకరరావు, రుద్రు శ్రీను, కాకర్ల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్ 400వ షోరూమ్ ప్రారంభం

విశాలాంధ్ర-గుం టూరు వైద్యం : ప్రపంచంలోనే అతిపెద్ద రిటైల్ ఆభరణాల వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ 400వ షోరూమ్‌ను నోయిడా పట్టణం నందు మల బార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహమ్మద్ సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ అహమ్మద్ మాట్లాడుతూ అత్యంత విశ్వసనీయ, బాధ్యతాయుతమైన ఆభరణాల బ్రాండ్లలో ఒకటిగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ హోదాను మరింత పటిష్టం చేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా నెంబర్-1 గ్లోబల్ జ్యువెలరీ రిటైలర్‌గా పేరుగాంచాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. ప్రస్తుతం రూ.63 వేల కోట్ల టర్నోవర్, 13 దేశాలలో ఉనికి కలిగిన మలబార్ తమ బ్రాండ్ ఆదాయాన్ని రూ.78వేల కోట్లకు పెంచాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 15 దేశాల్లో..భారతదేశంలోని 22 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో తమ ఉనికిని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియా ఆపరేషన్స్ ఎండీ ఆషర్, గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేపీ వీరన్‌కుట్టి, గ్రూప్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సతీష్ మ్యాథ్యూ, రిటైల్ ఆపరేషన్స్ హెడ్ పి.కె సిరాజ్, రీజినల్ హెడ్ ఎన్‌కె జిషాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈస్ట్ మ్యాన్ క్లీన్ ఎనర్జీ విస్తరణ

విశాలాంధ్ర/గుంటూరు: ఈస్ట్ మ్యాన్ ఆటో, పవర్ లిమిటెడ్ అనేది ఒక సోలార్ ఎనర్జీ ఉత్పత్తులకు సంబంధించిన తయారీ సంస్థ. అది దాని పాద ముద్రని ఆంధ్రప్రదేశ్ వరకు శక్తివంతమైన లైన్ అప్, అత్యధిక పనితీరు తో సోలార్ ఉత్పత్తులను అందిస్తుంది. మన్నికైన, నిలకడైన శక్తి కోసం పెరుగుతున్న డిమాండ్‌కు సమాధానంగా ఈస్ట్ మ్యాన్ ఇప్పుడు గ్రిడ్ టై ఇన్వర్టర్స్, హైబ్రిడ్ ఇన్వర్టర్లు, ఆఫ్ గ్రిడ్ ఇన్వర్టర్లు, లీడ్ యాసిడ్, లిథియం బ్యాటరీలు, సోలార్ ప్యానల్స్‌ను అందిస్తుంది. వాటన్నటినీ గృహ అవసరాలకు, కమర్షియల్, పరిశ్రమలో వాడుక కోసం తయారు చేసారు. ఈస్ట్ మ్యాన్ ఇన్వర్టర్ రేంజ్ అనేది రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్‌ను ఎలాంటి అంతరాయం లేకుండా చెయ్యడానికి తయారు చేసారు. అవి వినియోగదారులకు కావాల్సిన సోలార్ ఎనర్జీని గ్రిడ్‌కు తిరిగి వెనక్కి పంపించడానికి సహాయపడతాయి. అలా అది ఎలెక్ట్రిసిటీ బిల్స్‌ను బాగా తగ్గిస్తుంది. పచ్చని శక్తి వాడుకకి మద్దతు ఇస్తుంది.

తప్పుడు సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- గుంటూరు సిటీ: తప్పుడు సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరారు. నగరపాలక సంస్థ అధికారులతో కలిసి మా స్థలాన్ని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నా రని పాత గుంటూరు, బాలాజీనగర్‌కు చెందిన ఆలా సీతా మహాలక్ష్మి సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డీఆర్వో ఖాజావలికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా నాన్నకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారని, నందివెలుగు రోడ్డులో మాకు 313 గజాల ఆస్తి ఉందని దానిని సమానంగా పంచుకున్నామని తెలిపారు. ఈ మధ్య మా పెద నాన్న ఆ స్థలాన్ని అక్రమంగా వేరే వారికి రిజిస్ట్రేషన్ చేసాడని, అది కూడా నరసరావుపేట కేంద్రంగా ఈ రిజిస్ట్రేషన్ జరిగిందని తెలిపారు. స్థానిక నగర పాలక సంస్థ సర్వే అధికారులు ఈ స్థలానికి వేరే సర్వే నెంబర్లు కేటాయించారని, దీంతో వేరే ప్రాంతంలో రిజిస్ట్రేషన్ చేయించారని తెలిపారు. మా తండ్రి చేత వచ్చిన ఆస్తిని మేము వేరే వ్యక్తులకు విక్రయం చేశామని స్థలాన్ని స్వాధీనం చేసుకోకుండా వారిని ఇబ్బందులకు గురిచేస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని దీనిపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎర్రబోయిన సుజాత, చావని రత్నకుమారి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రాఫిట్ షూ కంపెనీ చేయూత

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయిలో అత్య ధిక మార్పులు సాధించిన విద్యా ర్థులకు ప్రాఫిట్ షూ కంపెనీ ప్రోత్సాహక పురస్కారాలను సోమవారం మంగళగిరి పట్టణంలోని ప్రాఫిట్ షూ షాపులో ఎంఈఓ బాబు చేతుల మీదగా అందజేశారు. అనంతరం విద్యార్థులను సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి కార్పొ రేట్ పాఠశాలలకు దీటుగా మెరిసిన ఈ విద్య కుసు మాలు సమాజంలో ప్రతిఒక్కరికి ఆదర్శమని అన్నారు. విద్య ద్వారానే సమాజ స్థితిని, గతిని మార్చ వచ్చునని ఆయన తెలిపారు. ప్రాఫిట్ షూ కంపెనీ అధినేత బిఎస్ కోటేశ్వరరావు విద్యార్థులకు చేయూ త కార్యక్ర మానికి శ్రీకారం చుట్టా రని ఆయన తెలిపారు. మంగ ళగిరిలో ప్రథమ స్థానం సాధించిన పి.వరుణ్ సాయి, రెండవ స్థానం సాధించిన జొన్నాదుల స్నేహ శీలకు జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్క రించి, కాలేజ్ కిట్టు ను అందజేశారు. మున్సిపల్ హైస్కూల్ పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఏ.వెంకటేశ్వ రరావు, ఎస్.శ్రీనివాస రావు, ప్రాఫిట్ షూ కంపెనీ ఏరియా మేనేజర్ ఎస్‌కే ఖాదర్, జి.కళ్యాణ్ పాల్గొన్నారు.

యువనేత నారా లోకేష్‌కు ఘనస్వాగతం

- గజమాలతో సంఘీభావం తెలిపిన నల్లబర్లీ రైతులు
- పుష్పగుచ్ఛం అందించిన ఎమ్మెల్యే ఏలూరి
- అడుగడుగునా టీడీపీ శ్రేణుల నీరాజనం
- ఇంకొల్లులో మంత్రులు, ఎమ్మెల్యేతో కలసి సైనిక్ స్కూల్‌ను ప్రారంభించిన లోకేష్

విశాలాంధ్ర - మార్టూరు : పర్చూరు నియోజకవర్గంలో పర్యటించిన యువనేత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు సోమవారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలోఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. తొలుత ఉద యం 7 గంటలకే నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయం చేరుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకున్న యువ నేత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అలాగే మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామిలు మంత్రి లోకేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనం తరం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం వద్ద హైవేపై నల్లబర్లీ పొగాకు రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మంత్రి నారా లోకేష్ ఫోటోలతో నల్లబర్లీ పొగాకు రైతు లకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వా నికి కృతజ్ఞతలు తెలుపుతూ రైతులు భారీ గజమాలతో మంత్రి లోకేష్‌ను సత్కరిం చారు. ఈ సందర్భంగా బర్లీ పొగాకు రైత న్న కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చిరస్మరణీయం, చారిత్రాత్మకమని కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఫ్లెక్సీలను ప్రదర్శించారు. అనంతరం భారీ కాన్వాయిగా కొలలపూడి ముప్పవరం పంగులూరు ఆరికట్లవారిపాలెం మీదుగా గంగవరం చేరుకున్నారు. గంగవరంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు ఎదురేగి ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందించి పూలమాలలు వేస్తూ పూల వర్షం కురిపించారు. అడుగున యువనేతకు వీర తిలకం దిద్దుతూ నీరాజనం పలికారు. గంగవరంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఏలూరితో కలిసి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నమస్కరించారు.అనంతరం బాపట్ల జిల్లా ఇంకొల్లు గంగవరం రోడ్డులో డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను ముఖ్య అతిథిగా హాజరై మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు.స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన దగ్గుబాటి చెంచురామయ్య, దగ్గు బాటి నీలమోహన్ విగ్రహాలకు సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు,మంత్రులు అన గాని సత్య ప్రసాద్ గొట్టిపాటి రవికుమార్‌లతో కలిసి మంత్రి లోకేష్ పూలమాల వేశారు.సైనిక్ స్కూల్ ప్రధాన భవనంతో పాటు కంప్యూటర్ సైన్స్ ల్యాబ్,బాలబాలికల వసతి సముదాయం, క్యాంటీన్, మెస్ భవనాలను మంత్రులు ఎమ్మెల్యే ఏలూరితో కలిసి విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రారంభించారు. ముందుగా పాఠశాల ప్రాంగ ణానికి చేరుకున్న మంత్రి లోకేష్,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్య ప్రసాద్,ఎమ్మెల్యేలు మద్దులూరి మాలకొండయ్య,వేగేశన నరేంద్ర వర్మలకు మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎంపీ పురందేశ్వరి, హితేష్ చెంచురామ్, పాఠశాల సిబ్బంది ఘనస్వాగతం పలికారు.

పేదలకు అండగా సీపీఐ

జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల : పేదలకు అండగా సీపీఐ 100 ఏళ్ళ వెన్నంటే ఉంటూ పోరాటాలు చేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. బాపట్ల మండలం చుండూరు పల్లిలో సోమవారం బాపట్ల రూరల్ మండల రెండవ మహసభ జరిగింది. సీపీఐ సీనియర్ నాయకులు బొజ్జా అంకమ్మ రావు జెండా ఆవిష్కరించారు. అనంతరం సింగరకొండ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల సమ స్యల పరి ష్కారం కోసమే మహా సభలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు కార్మికులు పేదల పట్ల అనుసరి స్తున్న వ్యతిరేఖ విధానాలను తిప్పికొట్టి పోరా టాలతో రక్తార్పణతో సాధిం చుకున్న చట్టాలను రక్షించుకోవాలని పిలుపు నిచ్చారు. సీపీఐ జెండా పేదలకు నిరంతరం అండగా ఉంటుంద న్నారు. జూలై 23వ తేదీన అద్దంకి పట్టణంలో జరగనున్న సీపీఐ జిల్లా రెండవ మహాసభలను అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సింగర కొండ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఏటగిరి శ్రీనివాసులు, మహిళా సమైఖ్య జిల్లా నాయ కులు జె.రత్న కుమారి, యువజన సమైఖ్య జిల్లా నాయ కులు పొట్లూరి ఏసేబు, ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయ కులు దేవర కొండ శ్రీనివాసులు, పొలిరెడ్డి, ఏటగిరి సాం బయ్య, బొజ్జా ముత్యాలు, ఏడుకొండలరెడ్డి, పొట్లూరి అం కమ్మ, పొట్లూరి వెంకటరమణ, ఇండ్ల హైమావతి, తిరు పతమ్మ, బొజ్జా పోలమ్మ, ఏటగిరి మల్లేశ్వరి పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్యం కోసం దరఖాస్తు చేసుకోండి

- ఎంపికైన చిన్నారికి కేంద్రం నుంచి నెలకు రూ.4 వేలు అందజేత
- దరఖాస్తుకు తుదిగడువు జూన్ 26 ఉదయం వరకే - సీడీపీవో సుధా

విశాలాంధ్ర - సంతమాగు లూరు : మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ సౌజ న్యంతో మిషన్ వాత్సల్య పథకం ద్వారా నిరాదర ణకు గురైన బాలలకు చేయూత ఇస్తున్నట్లు సంతమాగులూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో డి.సుధా పేర్కొన్నారు. జిల్లా అధి కారులు ఆదేశాలు మేరకు ఈ పథకంపై తమ ప్రాజెక్టు పరిధి లోని ఉద్యోగ సిబ్బందికి, విద్యా వంతులు, ప్రజ లకు అవగాహన కల్పిస్తు న్నట్లు చెప్పారు. ఈ పథకానికి ఎలా దరఖాస్తు చేసుకోవా లనే అంశంపై వారికి వివరిస్తు న్నామని తెలిపారు. ఈమేరకు సోమవారం సీడీపీవో సుధా ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో పథకానికి సంబంధిం చిన వివ రాలు వెల్లడించారు. సమాజంలో ఎలాంటి ఆదరణ లేకుండా నిరాశ్రయులైన పిల్ల లకు విద్యా పోషణ కల్పిస్తూ వారి అర్థికాభివృద్ధికి బాటలు వేసేందుకు మిషన్ వాత్సల్య పథ కం దోహదపడుతుందని చెప్పారు.అయితే చిన్నారి కుటుంబ ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా షరతులతో కూడిన సహాయం అందిస్తారని అన్నారు,

- అర్హులను గుర్తించడం ఎలా అంటే : జిల్లా పరిధిలోని అనాథలు, అభాగ్యులు, తల్లిదండ్రులు కోల్పోయినవారు, తల్లి లేక తండ్రిని కోల్పోయిన (విడాకులు) వారు, తల్లిదండ్రులు ఉండి కుటుం బాన్ని వదిలివేసిన లేదా తల్లిదండ్రులు ప్రాణాంతక వ్యాధి బారినపడినా,పేదరికంతో ఇంటి పెద్దను కోల్పోయిన పిల్లలు ఈ పథకానికి దరఖాస్తు చేసు కోవచ్చని చెప్పారు. ఎయిడ్స్ వ్యాధి, పీడిత బాలలు, వికలాంగులకు స్పాన్సర్ షిప్ పథకానికి అప్లై చేసు కోవచ్చని పేర్కొన్నారు.

- ఎంపికైన వారికి నెలకు రూ.4వేలు : నిరాదరణ చెందిన చిన్నారుల ఆర్థికాభివృద్ధికి, సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడిపేందుకు నిర్దిష్ట పరిధిలో ఒక్కొక్కరికి నెలకు రూ.4వేలు చొప్పున మిషన్ వాత్సల్య పథకం ద్వారా మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ భారత ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయడం జరుగుతుంద న్నారు.ఇప్పటి వరకు ప్రాజెక్టు పరిధిలో 25 మంది పిల్లలను గుర్తించామని తెలిపారు.

- అప్లై చేయండిలా : మిషన్ వాత్సల్య పథకంలో ఇచ్చిన కేటగిరీలు వారీగా అభ్యర్థులను గ్రామ మహిళా కార్యదర్శి, అంగన్వాడీ వర్కర్, స్వ చ్ఛంద సంస్థల ప్రతినిధులతో పాటు ఇతరుల ద్వారా ప్రాథమికంగా గుర్తించడం జరుగుతుంది. తదుపరి బాలల వివరాలు, వారి కుటుంబ నేప థ్యం, ఆర్థిక, సామాజిక, ఆరోగ్య స్థితిగతులు, వారి చదువుల వివరాలు నమోదు చేసు కోవాల్సి ఉంటుంది. ఆ తర్వాతపైన తెలిపిన సమాచారాన్ని దర ఖాస్తు ఫారంలో పూర్తి చేసి,దానికి తగు ధృవ పత్రాలను జతపరచి ఆయా ప్రాంతాల్లో ఉన్న ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో సమర్పించాలని చెప్పారు.

- కావాల్సిన ధ్రువపత్రాలు ఇవే : బాలుడు,బాలిక జనన ధ్రువీకరణ పత్రం, వారి ఆధార్ కార్డు,తల్లి లేదా తండ్రి ఆధార్,ఒకవేళ వారు చనిపోయి ఉంటే తల్లి,తండ్రి మరణ ధ్రువీ కరణ పత్రం, గార్డియన్ ఆధార్, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, బాలుడు, బాలిక పాసుఫోటో, స్టడీ సర్టిఫికెట్ (స్కూలులో ప్రస్తుతం చదువుతున్నది) ఆదాయ ధ్రువీకరణ పత్రం,బ్యాంకు ఖాతా వివరాలు(బాలుడు, బాలిక పేరు మీద అకౌంట్ లేదా తల్లి,తండ్రి,సంరక్షకులతో కలిపి జాయింట్ అకౌంట్) పత్రాలను దరఖాస్తుకు జతపరచాల్సి ఉం టుందన్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో కోరారు.

రీ సర్వే చేస్తుండగా పొలం వద్ద ఘర్షణ

విశాలాంధ్ర - తాళ్లూరు: బెల్లంకొండ వారి పాలెంలో పొలం విషయం లో వివాదం చోటు చేసుకోవటంతో ఘటనపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లిఖార్జున రావు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కూలూరి వెంకట రాజ్యం ఆమె తండ్రి నారాయణ రెడ్డి పొలం వద్దకు ఈనెల 11న రీ సర్వే నిమి త్తం సర్వేయర్ వస్తున్నారని తెలి యటంతో ఆమె చెల్లెలు పోశం ప్రభా వతితో కలసి పొలంవద్దకు వెళ్లినది. అక్క డకి అదే గ్రామానికి చెందిన పోశం మధుసూదన రెడ్డి, గూడ అల్లూరి రెడ్డి, గువ్వల శ్రీనివాస రెడ్డి, పోశం నారాయణ రెడ్డి అను వారులు కూడ వెళ్లగా .. పోశం మధు సూధన రెడ్డి ఈ పొలం మాతాత పేరు మీద ఉన్నది ఎక్కడకి మీరు వచ్చేది అంటూ ఘర్షణకు దిగి అసభ్యకరమైన పదజాలంతో ఫిర్యాదు దారులను దూషించి మరోసారి ఈ పొలం వద్దకు వచ్చినట్లయితే మీ తమ్ము డిని, నాన్నను చంపుతామని బెదిరించినట్లు తెలుపుతూ తాళ్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తారు. ఎస్సై మల్లిఖార్జున రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.